## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 26:**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులకు సన్మానం చేసి,ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు, అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.అంతకు ముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టణాలు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ, ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,రెండు పడకల గదుల పథకం అమలు, దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం,రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**తొలి సమయం, మహబూబాబాద్ జనవరి 26:**

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని,రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే రైతులకు సంబంధించి రైతు బీమా, రైతు భరోసా, వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు, వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా దాదాపు మూడు కోట్ల వ్యయంతో మరిపెడ డివిజన్ నందు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అందుకు నిదర్శనమని, దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల నగదు, రెండు పడకల గదుల నిర్మాణం చేపట్టి అందించడం జరుగుతుందన్నారు, ఈ నిర్మాణ పథకంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలోస్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి ఇల్లు నిర్మాణం కోసం ఇతర అవసరాల వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు,తొర్రూరు పట్టణంలో రెండు పడకల గదుల నిర్మాణం పూర్తి చేసుకున్న బ్లాకులను ఆయన సందర్శించారు సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు అందించాలని అందుకు హౌసింగ్ అధికారులు రెవెన్యూ విభాగం సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,మున్సిపల్ పట్టణ పరిధిలోసుమారు 15 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీలు, విస్తరణ తదితర పనుల ప్రారంభోత్సవం కోసం భూమి పూజ శంకుస్థాపనలు చేయడం జరిగిందని పట్టణాలు,గ్రామాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## భారతదేశ ఐక్యతకు, ప్రగతికి మూలం రాజ్యాంగం

### రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో మేకల మల్లి బాబు యాదవ్

**తొలిసమయం, ఇల్లందు;జనవరి, 26**



భారతదేశం ఐక్యత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, దేశ ప్రగతికి పునాది భారత రాజ్యాంగమని, రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి భారతీయ పౌరుడు నడుచుకోవాల్సిన అవసరం ఉందని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి, పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో 77 వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మరియు గ్రామపంచాయతీ కార్యాలయంలో, పశు వైద్యశాలలో, పిఎసిఎస్ ఆఫీసు వద్ద, రైతు వేదిక, ఉన్నత పాఠశాల లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ ధనియాకుల హనుమంతరావు మాట్లాడుతూ దేశంలోనే పౌరులందరికీ, ఆర్థిక అసమానతలు సామాజిక పరిరక్షణ బాధ్యతతో సమాన హక్కులు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యం అని, కానీ స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, దళితులు బడుగు కులాల పరిస్థితి మెరుగు పడకపోవడం మన దురదృష్టమని, అభివృద్ధి అంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగతి మాత్రమే కాదు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించినట్లుగా ప్రతి వ్యక్తికి సామాజిక, ప్రాథమిక హక్కుల పరిరక్షణ హక్కు, ఆర్థిక సమానత్వం కల్పించకుండా కొంతమంది రాజ్యాంగాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారని, దీనివలన ఆర్థికంగా లేనివాడు, ఇంకా లేనివాడిగా మిగిలిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ లు కొమ్మినేని శ్రీను, దారావత్ లాలు ధనియాకుల మాధవరావు మరియు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, సిబ్బంది, పశువైద్య సిబ్బంది, అధికారులు అనధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన క్రీడావకాశాల పట్ల రాష్ట్ర క్రీడాశాఖ, గిరిజన సంక్షేమ శాఖల ఉదాసీనత వైఖరితో క్రీడాకారులకు నష్టం..

### కే లో ఇండియా ట్రైబల్స్ గేమ్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం గిరిజన క్రీడాకారులకుఇస్తున్న సదావకాశాన్ని సద్వినియోగం చేస్తూవెంటనే ఎంపిక పోటీలు నిర్వహించాలి

### జాతీయ ఆర్చరి అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య

PUTTA SHANKARAIAH
M.A. M.P.Ed.,
Sports Officer (R), ITDA Bhadrachalam & KMM.
ARCHERY ASSOCIATION OF INDIA
Member of the Development Committee
TELANGANA ARCHERY ASSOCIATION
Executive Committee Member
Res. # 2-3-775, Ganesh Nagar Colony, Road No-4,
Nagole, Bandlaguda, Uppal (M),
Medchel Malkajigiri Dist. - 500068, T.S. India.
Cell : 9394 643 139
Res. # 6-9-58, Ganesh Basthi,Kothagudem,
Bhadradri Kothagudem Dist. - 507 101, T.S. India.
Cell : 9494 543 139
e-mail : putta.shankaraiah@gmail.com

**తొలి సమయం, మహబూబాబాద్ జనవరి 26:**



రాష్ట్రంలోని క్రీడా శాఖ గిరిజన సంక్షేమ శాఖలు గిరిజన క్రీడాకారులకు కే లో ఇండియా ట్రైబల్స్ గేమ్స్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించుటకు 8 సంవత్సరాల వరకు ప్రతి ఏటా 5 లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందించనుంది ఇది గిరిజన క్రీడాకారులకు గొప్ప అవకాశం. ఏడు క్రీడాంశాలలో హాకీ ఫుట్బాల్ స్విమ్మింగ్ వెయిట్ లిఫ్టింగ్ అతర్లెక్స్ ఆర్చరీ రెజ్లింగ్ క్రీడల్లో ఈ నెల 27వ తేదీ లోపు ఈ పోటీలు నిర్వహించాలి జాతీయస్థాయి గిరిజన ఖేలో ఇండియా పోటీలు వచ్చే నెలలో చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరగనున్నాయి దురదృష్టవాశాత్తు రాష్ట్రంలోని క్రీడా శాఖ గిరిజన సంక్షేమ శాఖలో ఈ కార్యక్రమం పట్ల నిర్లక్ష్య వైఖరి ఆలోచిస్తున్నా అని ఆశ్చర్య అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య ఓ ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు.. ఇది గిరిజన క్రీడాకారులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారులు వెంటనే స్పందించి ఎంపిక పోటీలను నిర్వహించాలి అని అన్నారు

## కొత్తగూడెం టిఆర్ఎల్ డి పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్



**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 26 :**

సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టిఆర్ఎల్ డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. తెచ్చుకున్న స్వతంత్ర దేశంలో అందరికి సమాన హక్కులను కల్పించిన అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని రానున్న రోజుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించేందుకు రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జయంత్ చౌదరి, రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ సూచనలు, సలహాలతో తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ పృథ్వీ, జిల్లా కార్యదర్శి వీరన్న, సోషల్ మీడియా ఇంచార్జి శ్రీకాంత్, మైనారీ సెల్ ప్రెసిడెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

### నియోజకవర్గ కార్యదర్శి రమేష్



**తొలి సమయం, వనపర్తి; జనవరి, 26.**

భారత లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారతదేశం భిన్న మతాలకు భిన్న సంస్కృతులు ఆచార వ్యవహారాలకు నిలయమన్నారు. స్వాతంత్రం సిద్ధించాక పాలన విధానం ఎలా ఉండాలన్న దానిపై దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం రాశారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఒక మతానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చాలని, అందరికీ సమాన హక్కులు లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని వ్యతిరేకంగా పోరాడాలి తిప్పి కొట్టాలన్నారు. నేతలు కళావతమ్మ గోపాలకృష్ణ పృథ్వీనాదం జయమ్మ శిరీష చిన్న కుర్మయ్య, వంశీ, రూప మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి



### - రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ జనవరి 26**



పాల్వంచలోని పలు ప్రాంతాల్లో పతాకావిష్కరణ చేసిన కొత్వాలభారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారతీయుడు గౌరవిస్తూ, మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ , డి.సి. ఏం.ఎస్. మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలోని పలు ప్రాంతాల్లో కొత్వాల పతాకావిష్కరణలు జరిపారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ, నవభారత్ , గాంధీనగర్, పాలకొయ్యతండా, ఐ.ఎ.టి.యు.సి. హమాలీ యూనియన్ ప్రాంతాల్లో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన రోజున వేడుకలు జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని నేటితరాలకు తెలియజేయాలి : మోరే రూప రమేష్

### 17వ డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 26:**



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధి 17 డివిజన్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పెద్ద మనుషుల సమక్షంలో మాజీ కౌన్సిలర్ మోరే రూప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 17 డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి మోరే రమేష్ స్థానిక నాయకులు, చిన్నారులతో కలసి రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ప్రజాస్వామ్మ ధ్యేయంగా ముందుకు సాగాలని సూచించారు.

## త్రివర్ణ అలంకరణలో దర్శనమిచ్చిన కాశీ విశ్వనాథ లింగం

**తొలి సమయం పెబ్బేరు జనవరి 26**



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో నాగరాజు గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో గంధం, భస్మం, అరటి ఆకులతో జాతీయ జెండా అలంకరణతో అద్భుతంగా శివ స్వాముల సౌజన్యంతో ఉదయాన్నే అభిషేకాలతో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజా కార్యక్రమాలు అనంతరం త్రివర్ణ పతాకం జెండా రంగులను అలంకరించారు. శివ దీక్షలు లో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములందరి సౌజన్యంతో జాతీయ త్రివర్ణ పతాకం అలంకరణ చేసినట్లు నాగరాజు గౌడ్ గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల గౌడ్ స్వామి, భరత్ గౌడ్ స్వామి, శేఖర్ స్వామి, శివ స్వాములు ,గురు స్వాములు పాల్గొన్నారు.

## 44వ డివిజన్ కార్పొరేషన్ కటుకూరి శేఖర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వాలని దరఖాస్తు





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ; జనవరి 26 :**

యువత రాజకీయాల్లోకి రావాలన్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ప్రత్యక్ష రాజకీయాల్లో వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 44వ డివిజన్ నుండి పోటీ చేసేందుకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేశారు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇస్తే రాబోయే ఎన్నికల్లో పార్టీ పెద్దల ఆశీస్సులతో భారీ మెజారిటీతో 44వ డివిజన్ నుండి గెలిచి డివిజన్లో ఉన్న రోడ్లు , డ్రైనేజీలు , విది దీపాలు , అలా వివిధ రకాల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర సీఎం. ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడి పని చేసే యువతకు ఎన్నికలలో అవకాశ కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన మాటలను గుర్తుచేసిన కటుకూరి శేఖర్ బాబు 44వ డివిజన్ టికెట్ కేటాయించాలని కోరారు